

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 17, నవంబర్ 2023
పేజీలు: 04

# ఎమ్మెల్యే అనుచరుల బంధుగా దళితబంధు, బీసీ బంధు పథకాలు

## బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



హైదారాబాద్/నేటి ఫోకస్‌న్యూస్-నవంబర్ 17:

**2018లో నియోజకవర్గ** ప్రజలు ఇచ్చిన తీర్పును కేసీఆర్ కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఈసారి ఓడిరచి ప్రజాస్వామ్యాన్ని గెలిపించడానికి ఎల్‌బీనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి అన్నారు. గురువారం ఆయన కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్‌తో కలిసి డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ రంగారెడ్డి మాట్లాడుతూ.. 2018లో కేసీఆర్‌ను వ్యతిరేకించి సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే, అధికార పార్టీకి అమ్ముడు పోయి తాము ఇచ్చిన తీర్పును అపహాస్యం చెయ్యడమే కాకుండా, తమ ఆకాంక్షలను అధికార పార్టీకి తాకట్టు పెట్టాడనే ఆవేదన, ఆక్రోశం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ఉందన్నారు. తనపై ఉన్న మిగతా 2లో..



# దయాకర్ రావును విమర్శిస్తే సహించేది లేదు

- గొల్ల కురుమలంతా దయన్న వెంటే
- కాంగ్రెస్ నేతలకు దయాకర్‌రావును విమర్శించే అర్హత లేదు

పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 16:

నియోజకవర్గంలోని గొల్ల కురుమలంతా బిఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంటే ఉన్నారని, గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నాయకుల వెన్నుల్లో వణుకు పుట్టిందని, తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి దయాకర్ రావు పై మతిభ్రమించి అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ అభ్యర్థికి నియోజకవర్గంలోని గొల్ల కురుమలంతా బుద్ధి చెప్తారని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు మిగతా 2లో..



## మాజీ హెూంమంత్రి దేవందర్ గౌడ్‌తో

# మధుయాష్కీ గౌడ్ భేటీ

హైదారాబాద్/నేటి ఫోకస్‌న్యూస్-నవంబర్ 17:

గురువారం ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మధుయాష్కీ గౌడ్. మాజీ హెూం శాఖ మంత్రి దేవేందర్ గౌడ్‌ను తుక్కుగూడాలోని ఆయన నివాసంలో దేవేందర్ గౌడ్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గ పరిస్థితిలపై దేవేందర్ గౌడ్ ఆరా తీశారు.



## ఎమ్మెల్యే అనుచరుల బంధుగా

# దళితబంధు, బీసీ బంధు పథకాలు

(మొదటిపేజీ తరువాయి..)







వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికే సుధీర్‌రెడ్డి అభివృద్ధి అంటూ ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. 2018లో తన బొమ్మతో 100 మంది టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారన్న సీఎం కేసీఆర్, ఈ ఎన్నికల్లో 100 ఓట్లకు ఒకరిని ఇన్‌చార్జిగా నియమించడమంటేనే ఓటమిని అంగీకరించినట్లన్నారు. సీఎం కేసీఆర్, గెలిచిన తర్వాత అధికార పార్టీకి అమ్ముడు పోయిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఎన్ని గిమ్మిక్కులు చేసినా ఎల్‌బీనగర్ నియోజకవర్గ ప్రజలు బీజేపీని అఖండ మెజారిటీతో గెలిపిస్తారన్నారు. ఎల్‌బీనగర్‌లో కేసీఆర్ అభ్యర్థులు గతంలో ఎప్పుడు గెలవలేదని, ఇప్పుడు కూడా గెలిచే ప్రసక్తే లేదన్నారు. ఫ్లైఓవర్లను చూపించి అభివృద్ధి అంటున్న సుధీర్‌రెడ్డి, కనీస రోడ్లు, డ్రైనేజి సౌకర్యం లేని కాలనీల గురించి ఏం సమాధానం చెబుతాడని సామ రంగారెడ్డి ప్రశ్నించారు. ఆర్భాటంగా ప్రారంభించిన బీసీబంధును మధ్యలోనే నిలిపివేశారన్నారు. బీసీ బంధు అనేది నిరంతర ప్రక్రియ అని చెబుతూ, మొదటి విడతలో కేవలం తమ అనుచరులకే ఇచ్చిన సుధీర్‌రెడ్డి, అర్హులైన మిగతా వారికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గృహలక్ష్మి పథకం కేవలం ఎన్నికల స్టంట్ మాత్రమేనన్నారు. ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలో దళితబంధు, బీసీబంధు వంటి పథకాలన్నీ ఎమ్మెల్యే అనుచరుల బంధుగా మారాయన్నారు. ఈ బంధులతో చివరకు సుధీర్‌రెడ్డి దుకాణం బందు కావడం ఖాయమన్నారు. ఒకప్పుడు ఉగ్రవాదంతో తల్లడిల్లిన దేశ ప్రజలు నరేంద్రమోడి ప్రధాని అయినప్పటి నుంచి ప్రశాంతంగా ఉంటున్నారనే విషయం ప్రతీ భారతీయుడికి తెలుసునన్నారు. ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి వంటి వాటిని దరికి రానీయకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలంటే తెలంగాణలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలన్నారు.

**రౌడీ రాజ్యానికి కాలం చెల్లింది : పవన్‌కుమార్**

ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో రౌడీ రాజ్యానికి కాలం చెల్లిందని, ప్రజాస్వామ్య ఎల్‌బీనగర్ కోసం బీజేపీని అధిక మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కొత్తపేట కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళలా నిత్యం అందుబాటులో ఉండే సామ రంగారెడ్డి ఖచ్చితంగా విజయం సాధించి, అసెంబ్లీలో అడుగు పెడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ, శివశంకర్ కాలనీ, శ్రీశంకర్ కాలనీ, శివగంగ కాలనీ అధ్యక్షులు పెంటారెడ్డి, యోగేందర్‌రెడ్డి, శివచారి, కిరణ్‌గౌడ్, అంబాల మల్లేష్, రమేష్‌చారి, భీమ్‌రాజ్, నాయకులు మంచి రాజేష్, సుందర్ నారాయణ, ఉపేందర్‌సింగ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రావును విమర్శిస్తే

# సహించేది లేదు

(మొదటిపేజీ తరువాయి..)

చిలువేరి పెంటయ్య, కత్తుల యాకయ్య, సలేంద్ర శ్రీనివాస్ లు హెచ్చరించారు, గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళన సభను చూసిన కాంగ్రెస్ నాయకులకు భయం పట్టుకుందన్నారు, అసత్యపు ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పై విమర్శలు చేయడం తగదన్నారు, గొల్ల కురుమల సంక్షేమానికి పాటుపడింది బిఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అని అన్నారు, రాబోయే ఎన్నికల్లో గొల్ల కురుమలంతా మంత్రి దయాకర్ రావుకు అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు, గొల్ల కురుమల ఆత్మీయ సమ్మేళనానికి కిరాయి మనుషులకు డబ్బులు ఇచ్చి జనాన్ని తీసుకువచ్చారన్న మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు అవివేకులన్నారు, గొల్ల కురుమల సభ చూసిన తర్వాత కాంగ్రెస్ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు, డీడీలు కట్టిన గొల్ల కురుమల అందరికీ గొర్రెలను ఇప్పించే బాధ్యత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీసుకుంటాడని హామీ ఇచ్చారని తెలిపారు, కొంతమంది కాంగ్రెస్ నాయకుల మాట్లాడిన అసత్యపు మాటలను గొల్ల కురుమలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బెల్లి యుగంధర్, శీల లింగయ్య, జిట్టబోయిన రమేష్, గోపన బోయిన అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గౌడ ఆత్మీయ సమ్మేళనానికి

# మధుయాష్కీ గౌడ్ హాజరు

**హైదారాబాద్/నేటి ఫోకస్ న్యూస్-నవంబర్ 17:**

మన్సూరబాద్ డివిజన్లో గౌడ ఆత్మీయ సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మధు యాష్కీ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా మధు యాష్కీ మాట్లాడుతూ.. నిన్న నాపైన జరిగిన దాడిని మీరంతా చూశారు. సామాజిక స్పృహ ఉన్న వ్యక్తిగా మన గొంతుక అసెంబ్లీలో వినిపించాల్సిన అవసరం ఉంది. ఎన్నో కుట్రలు, ఎందరో గూఢాచారులు నా చుట్టూ తిరుగుతున్నా, నేను నీతి నిజాయితీ గల వ్యక్తిని, ధర్మం నావైపు ఉన్నది. ప్రకృతి నాకు సహకరిస్తది, అంతకు మించి నాకు తోడుగా మీరంతా ఉన్నారనే కొండంత ధైర్యం ఉన్నది. కాంగ్రెస్ సునామీలో కారు కొట్టుకు పోవడం గ్యారంటీ అని మధు యాష్కీ అన్నారు. ఈ కార్యక్రమంలో వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ బుద్ద సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, కృపాకర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్‌గా

# వజీర్ ప్రకాష్ గౌడ్ నియామకం

**హైదారాబాద్/ నేటి ఫోకస్ న్యూస్ నవంబర్ 17:**

టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ గౌడ్ ప్రచార కమిటీ కో కన్వీనర్ గా మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీర్ ప్రకాష్ గౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా హయత్ నగర్‌లో గురువారం వజీర్ ప్రకాష్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, భూపతి రెడ్డి నర్సింహారెడ్డి, శ్రీనివాస్, చరణ్ కౌశిక్ యాదవ్ పాల్గొన్నారు.



# ఓటరు గుర్తింపు కార్డు ఓటర్‌కే అందజేయాలి

## ◆ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక





**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 16:**
ఓటరు గుర్తింపు కార్డులను సంబంధిత ఓటర్ కి మాత్రమే అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. గురువారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏపిక్ ఓటర్ ఫోటో గుర్తింపు కార్డుల పంపిణీ పై ఎన్నికల విభాగం అధికారులు పోస్టల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆర్డర్ ఇచ్చిన కార్డుల ను ప్రింట్ అయ్యి వచ్చిన కార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకను 11,490 కార్డులు ఉన్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 54 వేల ఓటరు ఫోటో గుర్తింపు కార్డులను పంపిణీకై చర్యలు తీసుకున్నందున పోస్టల్ ద్వారా సంబంధిత ఓటర్ కే అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్డుల పంపిణీ తీరును తెలియజేస్తూ రోజువారిగా ఎన్ని కార్డులు పంపిణీ అయ్యాయో నివేదిక అందించాల్సిందిగా అధికారులకు సూచించారు. అందుకు గల కారణాలను కూడా నివేదికలో పేర్కొనాలని తెలిపారు. వారం రోజుల్లో డెలివరీ కానీ కార్డులను కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎన్నికల సెక్షన్ తాసిల్దార్ పవన్ కుమార్ సిబ్బంది రంజిత్ పోస్టల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. భార్యా, భర్తలిద్దరికీ రూ.4వేల పెన్షన్

**అమ్రాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)**
అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ గ్రామంలో గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గడపగడప తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే అమలు చేయబోయే పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలను ప్రజలకు వివరిస్తూ గడప గడపన మహాలక్ష్మి ,మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం,భార్యాభర్తలకు ఒక్కొక్కరికి 4000 చొప్పున పెన్షన్,పెళ్లీడుకొచ్చిన అమ్మాయిలు ఉంటే లక్ష రూపాయలు ఒక తులం బంగారం ప్రభుత్వం నుండి ఉచితంగా ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ నాయకులు గడపగడప ప్రచారంలో భాగంగా మన్ననూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించినట్లు అమ్రాబాద్ మండల్ మండల కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహీం తెలిపారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలిపించగలరని కోరారు. ఎంపీటీసీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంతవరకు ఇందిరమ్మ ఇల్లు తప్ప డబుల్ బెడ్ రూమ్ మాటే లేదని ఎక్కడ కూడా ఈ నియోజకవర్గంలో ఇంతవరకు ఇప్పించలేదని ఈసారి ఇందిరమ్మ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని ప్రజలు తెలిపారని ప్రజల్లో మంచి స్పందన ఉందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ శ్రీనివాసులు,జిల్లా నాయకులు సంబు వెంకటరమణ, సైదులు,సూక్య,కాటం రమణ గౌడ్, శివాజీ మాజీ ఎంపిటిసి,గొల్ల చంద్రయ్య, అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# యశస్విని రెడ్డికి ఎల్‌హెచ్‌పీఎస్ మద్దతు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 16:**
పట్టణ కేంద్రంలోని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాటోత్ బాలు నాయక్ గురువారం లంబాడి హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశంలో లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాటోత్ బాలు నాయక్ మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి అయినా లంబాడా హక్కుల పోరాట సమితి పాలకుర్తి నియోజకవర్గం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. లంబాడీల ఓట్లు అడిగే హక్కు ఎర్రబెల్లి దయాకర్ రావుకు లేదని ఆయన అభివర్ణించారు. ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రిగా ఉండి ఏ తండాలో కూడా అభివృద్ధి చేయలేరు తండాలను గ్రామపంచాయతీ గుర్తించి కానీ రెవెన్యూ గ్రామపంచాయతీలో గుర్తించడంలో పూర్తిగా నిధులు రాక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు దయాకర్ రావు కనబడం లేదా అని ఆయన ప్రశ్నించారు. లంబాడీలంతా ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించాలన్నారు. సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు భూక్య రవి నాయక్. రాయపర్తి మండల అధ్యక్షుడు లూనావత్ కిషన్ నాయక్. మహిళ విభాగం జిల్లా కార్యదర్శి. లూనావతి విమల తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 16:** మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తొర్రూర్ మండల గౌరవ సలహాదారుడు కొత్త వెంకట్ రెడ్డి సహకారంతో గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామపంచాయతీ సిబ్బందికి తొర్రూర్ ఎంపిడిఓ ఎస్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల్లో, గ్రామాల అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్న విరికి వారి శ్రమను గుర్తించి దుప్పట్లు అందించడం అభినందనీయం అన్నారు. సమాజ సేవలో ప్రతిఒక్కరూ ముందుండాలని కోరారు. 2015 నుంచి తొర్రూర్ ప్రాంతంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అన్నారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, ప్రతినిధులు రమాకాంత్, రాజేష్, సాయిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

